# రెండు క్యారెక్టర్లు బాధపడుతుంటే నవ్వొస్తుంది..

## కమెడియన్ ప్రియదర్శి కామెంట్స్

ప్రియదర్శి, బ్యూటిఫుల్ నభా నటేష్ హీరో హీరోయిన్లుగా నటించిన కామెడీ ఎంటర్టైనర్ మూవీ డార్లింగ్. జూలై 19న అంటే ఇవాళ థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు సంబంధించిన విశేషాలను ఇంటర్వ్యూలో పంచుకున్నారు హీరో ప్రియదర్శి.రెండు క్యారెక్టర్లు బాధపడుతుంటే నవ్వొస్తుంది.. కమెడియన్ ప్రియదర్శి కామెంట్స్కమెడియన్‌గా కెరీర్ స్టార్ట్ చేసి కీలక పాత్రలు పోషించి మంచి పేరు సంపాదించుకున్నాడు ప్రియదర్శి. అలాగే హీరోగా కూడా చేస్తూ సూపర్ క్రేజ్‌తో సినిమాల పరంగా ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు ప్రియదర్శి. మల్లేశం, బలగం, మంగళవారం సినిమాలతో అలరించిన ప్రియదర్శి సేవ్ ది టైగర్స్ కామెడీ వెబ్ సిరీస్‌తో మరింత క్రేజ్ సంపాదించుకున్నాడు.తాజాగా హీరోగా మరో సినిమాతో అలరించాడు ప్రియదర్శి. హీరోగా ప్రియదర్శి హీరోయిన్‌గా నభా నటేష్ నటించిన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ డార్లింగ్. ప్రభాస్ టైటిల్‌తో వచ్చిన డార్లింగ్ సినిమా ఇవాళ అంటే జూలై 19న థియేటర్లలో విడుదలై మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ నేపథ్యంలో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలుగు కామెడీ సినిమాలు, డార్క్ కామెడీకి సంబంధించి ఆసక్తికర విశేషాలు చెప్పాడు ప్రియదర్శి.డార్లింగ్ టైటిల్ పెట్టడం ప్రెజర్ అనిపించిందా ?-ప్రెజర్ ఉంది. అయితే స్క్రిప్ట్ మీద కూడా నమ్మకం ఉంది. ఈ సినిమాకి ఇది పర్ఫెక్ట్ టైటిల్. డార్లింగ్ అనే టైటిల్ చాలా ప్రేమతో పెట్టాం.



నాని గారిలానే మీరు కూడా డిఫరెంట్ స్క్రిప్ట్స్ ఎంచుకుంటున్నారు. ఆయన ప్రభావం ఏమైనా ఉందా?-దసరా లాంటి మాస్ మసాలా సినిమా చేసిన తర్వాత హాయ్ నాన్న లాంటి సినిమా చేయడం మామూలు విషయం కాదు. నాని అన్ని ప్రేక్షకులకు డిఫరెంట్ జోనర్స్‌లో డిఫరెంట్ కథలు చెప్పాలని ప్రయత్నిస్తుంటారు. ఇది చాలా ఇన్స్‌ప్రెషనల్‌గా అనిపిస్తుంటుంది. హాయ్ నాన్న సినిమా షూటింగ్ సమయంలోనే జగదీశ్ రాసిన కథ సరదాగా చెప్పాను. కథ విన్న వెంటనే సినిమా చేస్తున్నాం, షూటింగ్ ఎప్పుడు పెట్టుకుందాం అన్నారు.వివేక్ సాగర్ మ్యూజిక్ గురించి ?-మేము ఫ్రెండ్స్‌గా కలిసి పెరిగాం. వివేక్ సాగర్‌కి ఇది 25వ సినిమా. బ్యూటీఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. తన గ్రోత్ చూస్తున్నప్పుడు ఆనందంగా ఉంటుంది.డార్లింగ్‌లో డ్యాన్సులు కూడా చేసినట్లున్నారు?-నాకూ తెలీదు నేను చేస్తానని (నవ్వుతూ). ఈ క్రెడిట్ అంతా వివేక్ సాగర్, విజయ్ పోలాకి మాస్టర్, సెట్ డిజైన్ చేసిన గాంధీకి దక్కుతుంది.కొత్త సినిమాల గురించి?-ఆగస్ట్ 15న 35 చిన్న కథ కాదు వస్తోంది. ఇంద్రగంటి మోహన్ కృష్ణ గారితో ఓ సినిమా చేస్తున్నా. వైజయంతి మూవీస్‌లో రోషన్‌తో ఓ సినిమా ఉంది. సేవ్ ది టైగర్స్ సీజన్ 3 కూడా చేయాలి.డార్లింగ్ ఆన్ పేపర్ సీరియస్ కథలా అనిపిస్తోంది. దాన్ని హ్యూమర్ అండ్ ఎంటర్‌టైనింగ్ చెప్పడం ఛాలెజింగ్‌గా అనిపించిందా?-జనరల్‌గా మ్యారేజ్‌ని చాలా స్టీరియోటిపికెల్ అప్రోచ్‌లో చూస్తాం. డార్లింగ్ విషయానికి వస్తే.. విమన్ క్యారెక్టర్ స్ప్లిట్ పర్సనాలిటీ అనే స్పెషల్ కండీషన్ ఉంటుంది. దిన్ని ప్రజెంట్ చేసిన తీరు చాలా వైవిధ్యంగా ఉంటుంది. రెండు క్యారెక్టర్‌లు సీరియస్‌గా బాధపడుతుంటే ప్రేక్షకుడికి నవ్వొస్తుంది. డార్క్ కామెడీలో ఉన్న మ్యాజిక్ ఇది. డార్లింగ్‌లో అది చాలా అద్భుతంగా ఎక్స్‌ప్లోర్ చేశాం.



# మెగాస్టార్ చిరంజీవిపై సంచలన వ్యాఖ్యలు చేసిన జగ్గారెడ్డి



టాలీవుడ్ అగ్రనటుడు మెగాస్టార్ చిరంజీవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల సమస్యలపై ఖైదీ నం150 అనే సినిమా తీసిన మెగాస్టార్ చిరంజీవి.. ఢిల్లీలో రైతులు ధర్నాలు చేసినప్పుడు ఎందుకు మద్దతు ఇవ్వలేదని ప్రశ్నించారు. 'ఖైదీ నం150' సినిమాతో కోట్ల రూపాయలు సంపాదించిన చిరంజీవి రైతుల సమస్యల గురించి ఎందుకు పట్టించుకోవట్లేదని జగ్గారెడ్డి అన్నాడు. రైతుల పేరుతో సినిమాలు తీస్తూ.. రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రధాని మోదీకి మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. మోదీకి పవన్‌కు మాత్రమే ఎందుకుచిరు సపోర్ట్ చేస్తున్నాడని.. రైతుల తరపున మాట్లాడుతున్న రాహుల్ గాంధీకి ఎందుకు అండగా నిలబడట్లేదని జగ్గారెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉండి ఉంటే చిరంజీవి సరిగ్గా ఉండేవారని%% ఇప్పుడు పక్కదారి పట్టారని అన్నారు.

# మెల్‌బోర్న్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు గెస్ట్ హాఫ్ హానర్‌గా రామ్‌చరణ్

## తొలి ఇండియన్ హీరోగా రికార్డ్



ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్(ఐఎఫ్ఎఫ్ఎం) 15వ ఎడిషన్‌కు గెస్ట్ ఆఫ్ హానర్ అవార్డును గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అందుకోనున్నాడు. ఈ అవార్డును అందుకోనున్న తొలి ఇండియన్ హీరోగా రామ్‌చరణ్ నిలవనున్నాడు.రామ్ చరణ్ ది ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్(ఐఎఫ్ఎఫ్ఎం) 15వ ఎడిషన్‌కు గెస్ట్ ఆఫ్ హానర్ అవార్డును గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అందుకోనున్నాడు. ఈ విషయాన్ని ఐఎఫ్ఎఫ్ఎం అధికారికంగా శుక్రవారం ప్రకటించింది. రామ్ చరణ్‌ను ఉద్దేశించి ఐఎఫ్ఎఫ్ఎం చేసి ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ అవార్డును అందుకోనున్న తొలి ఇండియన్ హీరోగా రామ్‌చరణ్ నిలవనున్నాడు.

మెల్‌బోర్న్‌లో జరగనున్న ఈ ఇండియన్ సినీ అవార్డులకు రామ్ చరణ్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ తన స్టార్ పవర్‌ను జోడించబోతున్నాడు. ది ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్‌ను ఆస్ట్రేలియాలోని విక్టోరియన్ రాష్ట్ర ప్రభుత్వం ఏటా అధికారికంగా నిర్వహిస్తుంది. ఈ ఏడాది ఈ ఫిల్మ్ ఫెస్టివల్ ఆగస్ట్ 15-25 వరకు జరుగనుంది.


గేమ్ ఛేంజర్ షూటింగ్ కంప్లీట్...ప్రస్తుతం రామ్‌చరణ్ గేమ్ ఛేంజర్ మూవీ చేస్తోన్నాడు. పొలిటికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ గేమ్ ఛేంజర్ మూవీని తెరకెక్కిస్తోన్నాడు. ఇటీవలే రామ్ చరణ్ పాత్రకు సంబంధించిన షూటింగ్ పార్ట్ పూర్తయింది. మరో పదిహేను రోజుల టాకీపార్ట్ మాత్రమే బ్యాలెన్స్‌గా ఉన్నట్లు సమాచారం. మరో రెండు మూడు రోజుల్లో ఈ సినిమా తాజా షెడ్యూల్ మొదలుపెట్టేందుకు శంకర్ సన్నాహాలు చేస్తోన్నట్లు తెలిసింది.వినయవిధేయ రామ తర్వాత...

గేమ్ ఛేంజర్‌లో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. వినయవిధేయ రామ తర్వాత రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటిస్తోన్న సెకండ్ మూవీ ఇది. శ్రీకాంత్, నవీన్ చంద్ర, అంజలి కీలక పాత్రల్లో నటిస్తోన్నారు. దాదాపు 150 కోట్ల బడ్జెట్‌తో దర్శకుడు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు గేమ్ చేంజర్ మూవీని ప్రొడ్యూస్ చేస్తోన్నాడు. ఈ ఏడాది చివరలో ఈ మూవీ రిలీజ్ కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాకు తమన్ మ్యూజిక్ అందిస్తోన్నాడు. శంకర్ దర్శకత్వం వహించిన ఇండియన్ 2 ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చింది. కమల్‌హాసన్ హీరోగా నటించిన ఈ మూవీ డిజాస్టర్ కావడంతో గేమ్ ఛేంజర్ మూవీ రిజల్ట్‌పై మెగా అభిమానుల్లో టెన్షన్ మొదలైంది.ఆర్‌సీ 16 అప్‌డేట్ గేమ్ ఛేంజర్ తర్వాత ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానాతో ఓ మూవీ చేయనున్నాడు రామ్‌చరణ్. ఆర్‌సీ 16 వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీ తెరకెక్కుతోంది. ఇందులో చరణ్‌కు జోడీగా జన్వీకపూర్ కనిపించనుంది. దేవర తర్వాత తెలుగులో ఆమె అంగీకరించిన సెకండ్ మూవీ ఇది. ఇందులో కన్నడ అగ్ర హీరో శివరాజ్‌కుమార్ ఓ కీలక పాత్ర పోషించనున్నాడు. స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా ఈ మూవీ తెరకెక్కుతోన్నట్లు సమాచారం.ప్రస్తుతం ఆర్‌సీ 16కు సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతోన్నాయి. ఇటీవలే ఎఆర్ రెహమాన్, కెమెరామెన్ రత్నవేలుతో దిగిన ఓ ఫొటోను ఇటీవలే డైరెక్టర్ పోస్ట్ చేశాడు. ఆగస్ట్ లేదా సెప్టెంబర్ నుంచి ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఆర్‌సీ 16 పాన్ ఇండియన్ లెవెల్‌లో తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ కాబోతోంది.

# కాస్తా తగ్గిన కల్కి 2898 ఏడీ కలెక్షన్స్..

## కానీ, నార్త్ అమెరికాలో ఆ రికార్డ్!

ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్ యాక్ట్ చేసిన కల్కి 2898 ఏడీ చిత్రం 22వ రోజు మరో మైలురాయిని అందుకుంది. నార్త్ అమెరికాలో అత్యధిక కలెక్షన్స్ సాధించింది. ఈ నేపథ్యంలో కల్కి సినిమాకు 22 రోజుల్లో వచ్చిన కలెక్షన్స్ చూస్తే..కాస్తా తగ్గిన కల్కి 2898 ఏడీ కలెక్షన్స్.. కానీ, నార్త్ అమెరికాలో ఆ రికార్డ్! ప్రభాస్ నటించిన మోస్ట్ క్రేజియెస్ట్ సినిమా కల్కి 2898 ఏడీకి 22వ రోజు కూడా వసూళ్లు బాగానే వచ్చాయి. అయితే, 21 రోజుతో పోల్చుకుంటే 22వ రోజున కల్కి కలెక్షన్స్ సుమారు రూ. 5 కోట్ల వరకు తగ్గాయి. ఇండియాలో కల్కికి 21వ రోజు రూ. 7.2 కోట్లు కలెక్షన్స్ వస్తే.. 22వ రోజున రూ. 2.75 కోట్లు మాత్రమే




వచ్చాయి.భారత్‌లో 22వ రోజు కల్కి 2898 ఏడీకి వచ్చిన రూ. 2.75 నెట్ ఇండియా కలెక్షన్స్‌లో తెలుగు నుంచి రూ. 7 లక్షలు, తమిళం నుంచి లక్ష, హిందీ బెల్ట్ నుంచి రూ. 1.8 కోట్లు, మలయాళం నుంచి రూ. 12 లక్షలుగా ఉన్నాయి. ఇక ఇండియావైడ్‌గా 22 రోజుల్లో కల్కి సుమారు రూ. 600 కోట్ల నెట్ ఇండియా కలెక్షన్స్ రాబట్టింది.వాటిలో తెలుగు వెర్షన్ నుంచి రూ. 271.55 కోట్లు, తమిళం నుంచి 34.05 కోట్లు, హిందీ నుంచి రూ. 265.7 కోట్లు, కర్ణాటక నుంచి రూ. 5.23 కోట్లు, మలయాళం నుంచి 22.67 కోట్లుగా ఉన్నాయి. ఇక ఏపీ తెలంగాణలో కల్కి సినిమాకు రూ. 178.08 కోట్ల షేర్, రూ. 278.35 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చాయి. 22వ రోజున నార్త్ అమెరికాలో కల్కి సినిమా 18 మిలియన్ డాలర్స్ గ్రాస్ కలెక్ట్ చేసింది.ఇదిలా ఉంటే, ఇప్పటికే వరల్డ్ వైడ్‌గా కల్కి 2898 ఏడీ సినిమా వెయ్యి కోట్లకు పైగా కలెక్షన్స్ సాధిస్తూ దూసుకుపోతోంది. ఇప్పుడు నార్త్ అమెరికాలో 18 మిలియన్ ప్లస్ డాలర్స్ కలెక్ట్ చేసి మరో మైలు రాయిని దాటేసింది. దాంతో నార్త్ అమెరికాలో అత్యధిక గ్రాస్ కలెక్షన్స్ సాధించిన రెండో భారతీయ సినిమాగా కల్కి అవతరించింది.

# ఇండిపెండెన్స్ బరిలో విక్రమ్.. విడుదల తేదీ ప్రకటించిన 'తంగలాన్'




కోలీవుడ్‌తో పాటు పాన్ ఇండియా ప్రేక్షకుల ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రాలలో తంగలాన్ ఒకటి. తమిళ హీరో చియాన్ విక్రమ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు 'కబాలి', 'కాలా', 'సర్పట్ట పరంపర' చిత్రాల ఫేమ్ పా. రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ రావడంతో పాటు సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. అయితే ఈ సినిమా విడుదల తేదీ ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే మూవీ విడుదల తేదీని చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది.ఈ సినిమాను మొదట ఈ ఏడాది జనవరి 26 విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. ఇక ఆ తర్వాత ఫిబ్రవరిలో విడుదల చేద్దామనుకున్నారు మేకర్స్. కానీ అప్పుడు కూడా ఈ సినిమాకు కలిసి రాలేదు. దీంతో తాజాగాఇండిపెండెన్స్ కానుకగా తీసుకువస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఆగష్టు 15న డబల్ ఇస్మార్ట్‌తో పాటు బాలీవుడ్ నుంచి స్త్రీ 2 వస్తుంది. ఇక అదే రోజు తంగలాన్ కూడా వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద ఈ మూడు సినిమాలకు క్లాష్ ఏర్పడే అవకాశం ఉంది.కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొతు ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తుండగా.. 'సర్పట్ట పరంపర' ఫేమ్ పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీ రోల్స్ పోషిస్తున్నారు.

# 'స్పిరిట్' ఆలస్యం.. అక్టోబర్‌లో సెట్స్‌పైకి ప్రభాస్ 'ఫౌజీ'?



టాలీవుడ్‌లో ప్రస్తుతం బిజీగా ఉన్న హీరో అంటే పాన్ ఇండియా స్టార్ అని చెప్పక తప్పదు. ఏడాదికి రెండు సినిమాలను విడుదల చేస్తున్నాడు ఈ స్టార్ హీరో. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో సలార్ 2తో పాటు కల్కి పార్ట్, రాజా సాబ్, స్పిరిట్ చిత్రాలు ఉన్నాయి. ఈ సినిమాలు షూటింగ్ కంప్లీట్ చేయడానికి కనీసం ఇంకో సంవత్సరం అయిన పడుతుంది.అయితే ఈ సినిమాలతో పాటు ప్రభాస్ మరో టాలీవుడ్ దర్శకుడికి ఒకే చెప్పిన విషయం తెలిసిందే, పడి పడి లేచే మనసు, సీతారామం, అందాల రాక్షసి చిత్రాల ఫేమ్ హను రాఘవపూడితో 'ఫౌజీ' అనే మూవీ ఒకే చేశాడు ప్రభాస్. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉండగా.. ఈ సినిమా అక్టోబర్ చివరి వారంలో లేదా, నవంబర్‌లో షూటింగ్ మొదలు పెట్టనున్నట్లు తెలుస్తుంది. యానిమల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రభాస్ కాంబోలో వస్తున్న చిత్రం 'స్పిరిట్'. ఈ సినిమాను మొదట 2024 చివరిలో షూటింగ్ ప్రారభించనున్నట్లు చిత్ర దర్శకుడు ప్రకటించాడు. అయితే 'స్పిరిట్' ప్రీ ప్రొడక్షన్ పనులకు మరింత సమయం పడుతుందని తెలుస్తుంది. దీంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుండడంతో ఆ స్థానంలో'ఫౌజీ' సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది.ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాకు 'ఫౌజీ' అనే టైటిల్ అనుకుంటునట్టు తెలుస్తున్నది. ఫౌజీ అంటే సైనికుడు అని అర్థం. ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారట. అందుకే ఈ టైటిల్ బావుంటుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో దర్శకుడు అను రాఘవపూడి ఈ సినిమాను తెరకెక్కించనున్నారట. బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారట. ఇందులో కథానాయికగా మృణాళ్‌ఠాకూర్ ఖరారైనట్టు వార్తలు వస్తున్నాయి. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com